# నివాస్ న్యూస్
## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 285 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, .శనివారం.01.02.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

## నేడు ఉస్మానియా ఆస్పత్రికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31

ఈ ఉస్మానియా ఆసుపత్రికి జబ్బు చేసి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడు లేడు. రోగులకు సరిపడా బెడ్స్, ఆపరేషన్ థియేటర్స్ లేమితో పాటు ఎప్పుడూ ఏదో సమస్యతో ఆసుపత్రి కునారిల్లుతున్నా పాలకులకు పెద్దగా పట్టింది లేదు... దానికి తోడు దాదాపు దశాబ్దాల కిందటి పాత భవనం తరచూ పెచ్చులూ డటంతో దాన్ని మూసి వేయాల్సి వచ్చింది.ప్రస్తు తం ఆసుపత్రి ఉన్న భవనంలో బెడ్స్ లేక ఇబ్బంది పడాల్సిన దుస్థితి. బీఆర్ఎస్ సర్కారు కొత్త భవనం నిర్మిస్తామని చెప్పినప్పటికీ కోర్టు కేసుల నేపథ్యంలో అది ముందుకు సాగలేదు. ఎట్టకేలకు రేవంత్ రెడ్డి, సర్కారు ఉస్మానియా భవన నిర్మాణానికి నడుం బిగించింది. గోషామహల్ ప్రాంతంలో ఇవాళ ఉదయం 11.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా కొత్త భవనా నికి శంకుస్థాపన చేయను న్నారు. కార్యక్రమంలో దాదాపు 1000 మంది పాల్గొనేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు చేశారు.

## సినిమా డైలాగులు వద్దు అసెంబ్లీకి రా లెక్కలు చెప్తాం సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ, తెలంగాణను అప్పుల గడ్డకెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. సినిమా డైలాగులు వద్దు కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుదామని అనుకుంటే,ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజంగా నీకు గట్టిగా కొట్టే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉ ందన్నారు.అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల



ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమేనని,అన్నారు

ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటు న్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.

రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీ లను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు..

## డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన క్రికెటర్ దీప్తి శర్మ!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31

ఉత్తరప్రదేశ్ లోని మొరాదా బాద్‌లో నియామకం. భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ క్రికెటర్ దీప్తి శర్మ క్రీడ ల్లో భారతదేశానికి చేసిన సేవలకుగాను ఉ త్తరప్రదేశ్ లోని మొరాదాబాద్‌లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా నియమితు లయ్యారు. దీంతో డీఎస్పీగా బాధ్య తలు చేపట్టిన రెండో భారత క్రికెటర్‌గా దీప్తి శర్మ నిలి చింది. కొద్ది రోజుల క్రితమే ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ తెలంగాణలో డీఎస్పీగా నియమితులైన సంగతి తెలిసిందే. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఒక క్రికెటర్‌గా దేశానికి ఆమె చేసిన కృషికి జనవరి 27న ఉ త్తరప్రదేశ్ లోని మొరాదా బాద్ జిల్లా లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా నియమితుల య్యారు. తనకు కల్పించిన గౌరవానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. దీప్తి శర్మ ఖాకీ యూనిఫాం ధరించిన కొన్ని చిత్రాలను పంచుకుంటూ, తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పోటోలను షేర్ చేస్తూ.. "ఈ గొప్ప మైలురాయిని సాధిం చినందుకు హృదయపూ ర్వక కృతజ్ఞతలు. తెలిపారు. వారి మద్దతు, ఆశీర్వా దాలు నాకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. ఈ అవకాసాన్ని ఇచ్చిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలు అంటూ తెలిపింది. ఉత్తర ప్రదేశ్ పోలీస్‌లో డీఎస్పీగా ఈ కొత్త బాధ్యతను స్వీకరిస్తూ.. నా విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ, నిజాయితీతో సేవ చేయడానికి పూర్తిగా అంకితం అవుతానని రాసుకొచ్చింది.

## తండ్రికి తగ్గ తనయుడు ఈశ్వర్ సాయి కి జన్మదిన శుభాకాంక్షలు




## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారు నాన్న ప్రకాష్ జాదవ్ అమ్మ కళ్యాణి అన్నయ్య నాగసాయి

## నూతన ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా జనవరి 31 నారాయణఖేడ్ నియోజకవర్గం హైదరాబాద్ పట్టణంలోని గోషామహల్ నియోజకవర్గం లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం వందేళ్ళ చరిత్రను తిరగరాస్తు పేదల పెద్దాసుపత్రి నయా ఉస్మానియా దావకానను గోషామహల్ లో 26 ఎకరాల విస్తీర్ణంలో,2000 పడకల సామర్థ్యంతో, అత్యాధునిక వైద్య సాంకేతికతో, కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే కొత్త ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు మరియు సహచర ఎమ్మెల్యేల బృందం తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలి

-కేంద్ర బడ్జెట్లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలి
-జాతీయ సమావేశాలు జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ
-ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి




పటాన్ చెరు: జనవరి 31 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు ఫిబ్రవరి 9,10 తేదీల్లో హైదరాబాద్ లో జరగనున్నాయి. శుక్రవారం నాడు పటాన్చెరులో జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం( %అవజు% )2020 రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అది అమల్లోకి వస్తే దేశానికి విద్యారంగానికి ప్రమాదమనీ అన్నారు. కేంద్ర బడ్జెట్లో 10% జిడిపిలో ఆరు శాతం నిధులను విద్యారంగానికి కేటాయించకుండా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్య సంస్థలు విశ్వవిద్యాలయాలలో ఖాళీలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎన్ఈపి పేరుతో విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుందని అన్నారు. ప్రైవేట్ కార్పొరేటీకరణ వ్యాపారికరణ, కాషాయీకరణ ప్రోత్సహించే నిర్ణయాలను మానుకోవాలని హెచ్చరించారు. అదేవిధంగా రాష్ట్రంలో 7800 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డివిజన్ నాయకులు పుప్పాల అభిషేక్, వినయ్, సతీష్, అర్జున్, అభి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ వాసవి క్లబ్,వనిత వాసవిక్లబ్ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

2025 పాల్వంచ వాసవి క్లబ్ అధ్యక్షులుగా సంకా సర్వేశ్,పాల్వంచ వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు గా సంకా రమా కుమారి దంపతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా వాసవి క్లబ్ జిల్లా బాధ్యులు చలవాది ప్రకాష్,దారా నరసింహారావు,పెండ్యాల రోజాలక్ష్మి లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వంకదారు ఇందిరా,గుబ్బ దుర్గా, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్ మొదలైన వారు పాల్గొన్నారు.

## మర్కోడు నుంచి కరకగూడెం రోడ్డు నిర్మాణం చేయాలి

ఆళ్ళపల్లి మండలంలోని మర్కోడు గ్రామం నుంచి కరకగూడెం వరకు రహదారి నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మర్కోడులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడుతూ.. అటవీ అనుమతుల పేరుతో రోడ్డు నిర్మాణం ఆపడం వల్ల గిరిజన ప్రజలు రవాణా సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం మైనింగ్ కార్యకలాపాల కోసం అభయారణ్యంలో ఉన్న వందల ఎకరాలు అటవీ భూములను ఇస్తున్నారని అన్నారు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మాత్రం అటవీ అనుమతుల పేరుతో రోడ్డు నిర్మాణం అడ్డుకోవడం సరికాదని అన్నారు. ఏజెన్సీ జిల్లాల్లో అనేక చోట్ల రోడ్డు నిర్మాణాలు ఆగిపోయాయని విమర్శించారు. గతంలో ఖమ్మం నుంచి కరకగూడెం వరకు బస్సు సౌకర్యం ఉండేదని అన్నారు.

## కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ వెంటనే మంజూరు చేయాలి

### సిపిఎం డిమాండ్





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మాగనూర్ మండలం .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాలలోనైనా కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్, సైనిక్ స్కూల్ నవోదయ పాఠశాలలను వెంటనే మంజూరు చేయాలని , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వ హామీ మేరకు జాతీయ హెూదా కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు సీనియర్ నాయకులు భరత్ కుమార్ డిమాండ్ చేశారు . శుక్రవారం రోజు మాగనూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై నిరసన చేయడం జరిగింది ఫిబ్రవరి 1 నుండి కేంద్రంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా నారాయణపేట జిల్లా అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నదని నారాయణపేట జిల్లా కేంద్రం అభివృద్ధి కొరకు 500 కోట్ల ప్రత్యేక నిధులు బడ్జెట్ లో కేటాయించాలని కోరారు . ఇటీవల జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం కూడా అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. 12 సంవత్సరములుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వ గత బడ్జెట్ లన్ని నారాయణపేట జిల్లాకు నిరాశ కలిగించాయని ఇప్పుడన్న నారాయణపేట జిల్లా ప్రజల ఆశలు నేరవేర్చాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సగరం ఆంజనేయులు పుంజనూర్ బాలరాజ్ కే నరసింహ నయీమ్ పుంజనూర్ మహాదేవ్ వెంకటప్పతదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే






నివాస్ న్యూస్ ప్రతినిధి

మెదక్ జిల్లా జనవరి 31 పెద్దశంకరంపేట్( అ) మండల్ నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ నియోజకవర్గం లోనిశంకరంపేట్ (అ) పట్టణంలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై అమ్మవారికి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు పూజలు నిర్వహించిన, నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రమేశ్, భూత్కూరి సుభాష్, ఆలయ నిర్మాణ కర్తలు ఫణి కుమార్ చారి, కుమ్మరి మల్లేశం, భారత్ గ్యాస్ ప్రవీణ్ మరియు ప్రియాంక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పటన్ చెరు పట్టణంలో 40 సంవత్సరాల నిరంతర సేవలకు ఘన సన్మానం

### -సన్మానించిన ఎం.డి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు,పృథ్వీరాజ్



పటన్ చెరు: జనవరి 31 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

పటాన్చెరు పట్టణానికి గత 40 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలు అందించిన ట్రాక్టర్ డ్రైవర్ సత్తయ్య, నీటిపారుదల శాఖలో అప్రతిమ సేవలు అందించిన రాములు ను , వారి రిటైర్మెంట్ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పటాన్చెరు పట్టణానికి దేవేందర్ రాజు చివరి సర్పంచిగా ఉన్న సమయంలో అంకితభావంతో పనిచేసి రిటైర్ అయిన సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో వీరికి శాలువాతో సత్కారం చేసి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా, వీరు కుటుంబంతో ఆనందంగా, ఆరోగ్యంగా రిటైర్మెంట్ జీవితం గడపాలని ఆయన అభిలషించారు. పటాన్చెరు పట్టణ అభివృద్ధిలో వీరి సేవలు మరువలేనివిగా నిలిచయాన్నారు. సత్తయ్య ట్రాక్టర్ డ్రైవర్గా గ్రామపంచాయతీ, అనంతరం జిహెచ్ఎంసి పరిధిలో నిరంతరం శ్రమించి, పట్టణ శుభ్రత, మౌలిక వసతుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. రాములు నీటిపారుదల శాఖలో పనిచేసే సమయంలో పట్టణ ప్రజలకు నిరంతర నీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. పట్టణంలో ఎక్కడైనా నీటి సమస్య తలెత్తినా, త్వరితగత పరిష్కారం చేసేవారన్నారు. ప్రజా సేవకు ఎనలేని కృషి చేసి, ఒక తల్లి తన పిల్లల్ని ఎంత ప్రేమగా చూసుకుంటుందో, అలాగే అప్పటి గ్రామపంచాయతీ, జిహెచ్ఎంసి ఉద్యోగులు పట్టణాన్ని ప్రేమగా చూసుకుంటున్నారని కొనియాడారు. వీరి సేవలను గుర్తిస్తూ, సేవా దృక్పథం కలిగిన ఉద్యోగులు ఎల్లప్పుడూ గుర్తించబడతారని పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతర జీవితం ప్రశాంతంగా సాగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నివాస్ న్యూస్ ప్రతినిధి



మెదక్ జిల్లా జనవరి 31 నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ నియోజకవర్గం లోని శంకరంపేట్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, బూత్కూరి లింగయ్య సార్, బూత్కూరి సుభాష్, చాంద్ పాషా, లోక కిషన్, కమలాపూర్ మాజీ సర్పంచ్ రాములు, భూపతి పండరి, కలాలి జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి అమ్మవారు ఆత్మార్పణ దినోత్సవం

### ముఖ్యఅతిథిగా అమ్మవారిని దర్శించుకున్న తాహసిల్దార్





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు, ముఖ్యఅతిథిగా మక్తల్ తహసిల్దార్ ఇల్లూరి సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు గూరచారి, పవన్ కుమార్ జోషి తాహసిల్దార్ కు శాస్త్రయుక్తంగా వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు, ఆలయ కమిటీ సభ్యులు మనసాని వెంకటేష్ తాహసిల్దార్ కు శాలువాతో సన్మానం చేశారు, ఉదయం అమ్మవారికి ఏకాంత సేవ, పంచామృత అభిషేకము, అనంతరం ఆలయ అర్చకులు గూరాచారి వాసవి మాతను అద్భుతంగా అలంకరించారు, అనంతరం ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చన, విష్ణు సహస్రనామాలు, లలిత సహస్రనామాలు, అమ్మవారి పారాయణం అద్భుతంగా చదివారు, మహా మంగళ హారతి అనంతరం తీర్థప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ చేశారు, సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ, రథోత్సవం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కట్టా సురేష్,పోర్ల వెంకటేష్, బొరిశెట్టి భాస్కర్, కట్టా శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, బొరిశెట్టి పద్మ, వడ్వాట్ సుజాత, ఆగ్లారం రేఖ, మనసాని దేవి, కట్ట ఉషారాణి, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం, యువజన సంఘం, పట్టణ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### -విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





రామచంద్రాపురం: జనవరి 31 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కామారతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించుకోవాలని కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా పరమత సహనాన్ని పెంపొందిస్తూ ఆలయాలు చర్చిలు మసీదులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సర్పంచుల

సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి,. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆదర్శ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్యామ్ రావు, ఉమేష్, శ్రీనివాస్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా జరిగిన వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు నటరాజ్ సెంటర్ అపోలో మెడికల్ దగ్గర నుండి బొల్లోరిగూడెం లలిత పరమేశ్వరి అమ్మవారి గుడి దాకా పల్లకిలో అమ్మవారిని పాటలతో కీర్తనలతో అనేకమంది వాసవి అమ్మవారి సేవాదళ్ సభ్యులచే ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడ గుడిలో ఉన్న పంచలోహ వాసవి మాత అమ్మవారికి వేద పండితులు చైతన్య శర్మ ఆధ్వర్యంలో అభిషేకములు పూజలు అష్టోత్తరములు జరిపించారు. ఆర్యవైశ్యుల కులదైవం వాసవి అమ్మవారు ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆదిపరాశక్తిగా అవతరించి హెూమగుండమును ఏర్పాటు చేసుకొని ఆత్మార్పణం చేసుకొని ఆర్యవైశ్యులకు కులదైవం వాసవి మాతగా అయింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మరియు వాసవి క్లబ్ నాయకులు చలవాది ప్రకాష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, ఉభయ జిల్లాల వాసవి క్లబ్స్ ఉప గవర్నర్ ధారా నరసింహారావు, వాసవి క్లబ్ బాధ్యులు ప్రెసిడెంట్ సంకా సర్వేశ్, వనిత వాసవిక్లబ్ అధ్యక్షురాలు సంకా రమా కుమారి, గుబ్బ దుర్గ, అరవపల్లి శ్రీలక్ష్మి, దేవి ప్రసాద్,కొప్పురపు రాము,పెండ్యాలసతీష్, బచ్చు శ్రీనివాస్,ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు తాటికొండ సురేష్, పద్మ, అరవపల్లి వెంకటేశ్వరరావు, అరవింద్, ప్రదీప్, అపోలో ప్రకాష్, కొంకిమళ్ళ శ్రీ వాసవి, వంకదార ఇందిరా, కొప్పురపు సౌజన్య, తాటిపల్లి దీప్తి తాటికొండ స్వప్న,రాధిక మరియు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలు సర్దుబాటు

అశ్వారావుపేట :తెలంగాణ ప్రభుత్వం అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయితీ తో పాటు మరో రెండు పంచాయితీల తో అశ్వారావుపేట మేజర్ పంచాయితీ కి మున్సిపల్ హెూదా కల్పించడంతో మండలంలోని ప్రాదేశిక నియోజక వర్గా (ఎంపీటీసీ)లను సైతం సర్దుబాటు చేసినట్లు ఎంపిడివో ప్రవీణ్ కుమార్ రాజకీయ పార్టీల నేతలకు సూచించారు. అశ్వారావుపేట,గుర్రాల చెరువు,పేరాయిగూడెం పంచాయితీల పరిధిలో 8 ఎంపీటీసీ స్థానాలను రద్దు చేసి వీటి పరిధిలో ఉన్న పాత అల్లిగూడెం పంచాయితీని ఊట్లపల్లి ప్రాదేశిక నియోజక వర్గంలో,వేదాంతపురం పంచాయితీ ఓటర్లను వినాయకపురం ప్రాదేశిక నియోజక వర్గం స్థానాల్లో విలీనం చేసినట్లు వివరించారు

# టౌన్ ప్లానింగ్ సహకారమే లోపాయ కారి ఒప్పందమే?

## -నిరంతరాయంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు!!
## -చర్చనీయాంశంగా మారిన టౌన్ ప్లానింగ్ తీరు











**అమీన్ పూర్ : జనవరి 31 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి? నిత్యం వార్తలు వస్తున్నా అక్రమ నిర్మాణాలను కనీసం కన్నెత్తి కూడా చూడకుండా వ్యవహరిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కోకొల్లలుగా కొనసాగుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల దారుల వద్ద నుండి భారీ ఎత్తున ముడుపులు పుచ్చుకొని అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి, ముడుపులు పుచ్చుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ యే సమయాలలో ఎలా నిర్మాణం చేయాలో ఫిర్యాదులు వస్తే ఎలా వ్యవహరించాలో అక్రమ నిర్మాణదారులకు తెలియజేస్తు నిర్మాణాలు పూర్తయ్యే వరకు సహకారం అందిస్తున్నారని నిరంతరాయంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలే ఇందుకు సాక్ష్యమని పలువురు ఆరోపిస్తున్నారు, టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు కళ్ళు మూసుకొని పిల్లి పాలు తాగిన చందంగా ఉందని,

నిరంతరాయంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుకు అద్దం పడుతుందని ఇప్పటికైనా గుసగుసలు అపవాదులను నిజం చేసే విధంగా ఉన్న తీరును మార్చుకొని సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# నారాయణ పాఠశాల లో విన్నూతనంగా నిజాయితీ షాప్ ప్రారంభం







**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ నారాయణ పాఠశాల లో శుక్రవారం విన్నూతనంగా హానెస్టీ షాప్ (నిజాయితీ షాప్) ను నారాయణ పాఠశాలల ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ వేములపల్లి స్వాతి లక్ష్మి,ఖమ్మం జోన్ ఏ.జి.ఎం సూరపనేని యోగ రాంకి ప్రారంభించారు. ప్రస్తుత ప్రపంచంలో నిజాయతీకి చోటు ఉందా, ఈ ప్రశ్న అడిగితే ఎక్కువ శాతం మంది నుంచి లేదనే సమాధానమే ఎదురయ్యే అవకాశం ఉందని, ఇలాంటి భావనను తొలగించడానికి, విలువలతో కూడిన విద్యతో పాటు నిజాయితీతో కూడిన విలువల గురించి ఆచరణాత్మకంగా చెప్పేందుకు నారాయణ పాల్వంచ శాఖలో తమ విద్యార్థులకు విన్నూతనంగా హానెస్టీ షాప్ అనే నూతన ప్రయోగానికి శ్రీకారం చుట్టామని నారాయణ పాఠశాలల ఖమ్మం జోన్ ఏ.జి.ఎం సూరపనేని యోగ రాంకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నారాయణ పాఠశాలల ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ వేములపల్లి స్వాతి లక్ష్మి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ఉన్నతమైంది.ఈ సమయంలో నేర్చుకున్న విషయాలే జీవితాంతం విద్యార్థిని నిలబెడతాయని, విలువలతో కూడిన విద్యను నేర్చుకుని, విద్యార్థి ఉన్నత స్థాయికి వెళ్లాలని ప్రతి తల్లి దండ్రులు కోరుకుంటారని, అలాంటి మంచి పాఠశాలలను ఎంపిక చేసి అందులో చదివిస్తారని, ప్రస్తుత సమాజంలో విలువలను నేర్పించే శాతం తగ్గిపోయిందని,తమ నారాయణ పాఠశాలలోని విద్యార్థులకు నిజాయితీ, విలువలను నేర్పించాల్సిన ఆవశ్యకత గుర్తించి హానెస్టీ షాప్ ను విద్యార్థుల్లో నిజాయితీని పెంపొందించే ప్రయత్నంగా ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహారావు మాట్లాడుతూ హానెస్టీ షాప్ లో సేల్స్మ్యాన్ ఉండరని, విద్యార్థులు తమకు ఇష్టమైన వస్తువులను ఎంపిక చేసుకొని, టేబుల్లపై ఉంచిన బాక్స్లో వస్తువుకు ప్రదర్శించబడిన ధరల జాబితా ఆధారంగా చెల్లించవచ్చు అని ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో తల్లితండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఖమ్మం నారాయణ పాఠశాలల ఇసిసి వినోద లక్ష్మి మాట్లాడుతూ క్రమశిక్షణ, నిజాయితీ, నైతికవిలువలు వంటి మంచి లక్షణాలను విద్యార్థులలో వృద్ధి చెందడానికి నిజాయితీ షాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ-డ్స్ కోఆర్డినేటర్ నీలిమ, సాఫ్ట్ స్కిల్ ఆర్.ఎస్.టి లక్ పతి, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్లు నరేష్, యెస్వంత్, ఈ-టెక్నో ఎడి రామకృష్ణ, ఈచాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ, మల్లేష్,సుజిత్, అనూష,దీప్తి,కీర్తి, ప్రీతీ,సురేష్,రమేష్, రత్నం,శైలజ, కళ్యాణి, రహీమా,శ్రీలత, అలియా,నాగరాణి, ఉషా,అఫ్రీన్, జాహ్నవి,జి.అనూష, నిఖిల,కావ్య, స్రవంతి, సరిత,స్వాతి,దుర్గా ప్రసాద్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లరేషన్ కార్డ్ ఉన్న ప్రతీ ఒక్కరికి లేబర్ కార్డ్ ఇవ్వాలి సిపిఐ నాయకులు



**నివాస్ నివాస్ న్యూస్**

నారాయణఖేడ్ సంగారెడ్డి చిరంజీవిలినారాయణఖేడ్ పట్టణంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన కార్మికులను సహాయ కార్మిక అధికారి గిరిరాజు మరియు కార్యాలయ సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని సిపిఐ నాయకులు అన్నారు. శుక్రవారం కొందరు కార్మికులతో కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..లేబర్ కార్డ్ కోసం మీ సేవలో చేసుకొని డాక్యుమెంట్స్ తీసుకోచ్చిన వారందరికీ అధికారి చేతులు,కాళ్ళు చూపించు నీ చేతులకు మట్టిలేదు,కాళ్లకు దుమ్ములేదు,నీ బట్టలు తెల్లగా ఉన్నాయి, చెప్పులు మంచివి వేశావు కాబట్టి నువ్వు లేబర్ కావు అంటు ఇబ్బందుకు గురిచేస్తున్నాడు అన్నారు.అదేవిధంగా ప్రతీ పేపర్ పై గజిటెడ్ సంతకం కావాలి లేనియెడల చెల్లుబాటు కాదు అంటున్నాడు.అప్పుడప్పుడు మాత్రమే విధులకు హాజరవుతు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. అయినా తర్వాత కార్డ్ కోసం వచ్చిన వారిని హైదరాబాద్ కు వెళ్ళండి,గట్టిగ మాట్లాడితే ఇక్కడినుండి తీసేస్తాము సంగారెడ్డి, హైదరాబాద్ వెళ్లి పనులు చేసుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు అన్నారు.చాలామంది కార్మికులు గతంలోనే ధరఖాస్తూ చేసుకున్నవారు కార్డ్ కోసం కార్యాలయానికి వస్తే ఎవరికి ఇచ్చావు లేదా మళ్ళీ ధరఖాస్తూ చేసుకో అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నాడు అన్నారు. ఇటువంటి అధికారిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల కలెక్టర్ కు పిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అశోక్,కార్మికులు విజయ్, నరేష్, యాదగిరి, సాయులు తదితరులు ఉన్నారు.

# తల్లి మృతదేహంతో ఇంట్లో వారం రోజులు ఉన్న కూతుర్లు

సికింద్రాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31 సికింద్రాబాద్ వారసిగూడలో తల్లి అనారోగ్యంతో మృతి చేందడంతో దహన సంస్కారాలకు డబ్బులు లేక వారం రోజులు ఇంట్లోనే ఉంచుకున్న కూతుర్లు ఇంట్లో నుంచి దుర్వసన రావడంతో పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు తల్లి లలిత వారం రోజులక్రితం చనిపోవడంతో ఒక రూంలో మృతదేహం ఇంకో రూంలో తమ ఉంటున్నట్లు




పోలీసులకు తెలిపిన కూతుర్లు వెంటనే పోస్టు మార్టం నిమిత్తం గాంధీకి తరలించిన పోలీసులు

# జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను మానవీయ కోణంగా ఆలోచించి ఒత్తిడులకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా చట్టపరమైన న్యాయం అందించే దిశగా జిల్లాయంత్రాంగం కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య కోరారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) / పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ %-% పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతి ని ఛైర్మన్ అడిగి తెలుసుకొన్నారు. ఈ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్లో ఉంచరాదని ఆయన సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సభ్యులను ఈ సందర్భంగా ఛైర్మన్ కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. కేసులు పెట్టిన వారిపై రకరకాల ఒత్తిడులు వస్తుంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి పోలీసులు, ఇతర శాఖలు అండగా నిలవాలని ఛైర్మన్ స్పష్టం చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ మానిటరింగ్ కమిటీకి అధ్యక్షత వహించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం మాట్లాడుతూ కమీషన్ అందించిన సూచనలు పాటిస్తూ, సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీకి సంబంధించిన భూసమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను 15 పని దినాలలో అందజేయాలని ఆర్డీఓలను, తహాసీల్దార్లను ఆదేశించారు. అనంతరం ప్రజలు అందించిన వినతులను ఛైర్మన్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపిలు కోటిరెడ్డి, పద్మజారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఎస్సీ,ఎస్టీ కమిటీ మెంబర్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు






**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

అట్టడుగు వర్గాల, ముఖ్యంగా దళితులు మరియు వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కలం, గళం ద్వారా పోరాడిన మహా గాయకుడు గద్దర్ అని తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ డాక్టర్ వెన్నెలకొనియాడారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తరపున శుక్రవారం, "మహా బోధి" విద్యాలయం, భూదేవి నగర్, వెంకటాపురం, అల్వాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలకు తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగు వర్గాల, ముఖ్యంగా దళితులు మరియు వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కలం, గళం ద్వారా పోరాడిన మహా గాయకుడు గద్దర్ అన్నారు. తెలంగాణరాష్ట్ర సాధనలో ముందుండి పోరాడిరాష్ట్ర సాధనలో తన వంతు కృషి చేసారని, ప్రేరేపిత పాటలను రచించి పాడి ప్రజలలో చైతన్యం నింపారని ఛైర్మన్ అన్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని అల్వాల్ లో గద్దర్ స్థాపించిన మహా బోధి పాఠశాలలో గద్దర్ జయంతి వేడులకు నిర్వహించడం చాలా అనందంగా ఉందన్నారు. ఛైర్మన్ గద్దర్ పాటలను పాడి అందరిని ఉత్తేజపరిచారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గద్దర్ రచించిన పాటలు పాడి గద్దర్ జయంతి వేడుకలను విజయవంతంగా పూర్తి చేసారు. ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సహాంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమునికి పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం వారు ఎంతగానో సహాకరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఎంతో ఆకర్షనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి గద్దర్ సతీమణి విమల, కుమారుడు సత్యం హాజరై గద్దర్ కు ఘనంగా నివాళు లర్పించారు.

# దేవరయంజాల్ లో పౌర హక్కుల దినోత్సము.





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శామీర్ పేట్ మండలంలోని దేవరయంజాల్ గ్రామంలో గల కమ్యూనిటి హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బి.వెంకయ్య హాజరయ్యారు. అంబేద్కర్ ఫోటోకు, విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజలు ఇచ్చిన అభ్యర్థనలను ఛైర్మన్ స్వీకరించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహాపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి భోజనం చేసారు. .

ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఒ ఉపేందర్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు విద్యుత్ ఉండని ప్రాంతాలు






**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్**

01.02.2025 శనివారం. ఫీడర్ డిసిడబ్ల్యు / మెయింటెనెన్స్ పిఎంఐ కారణంగా ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లేదు

1) 11 కెవి కరీంగుడా ఎగ్ల ఫీడర్ రాంపాలి డేరా సబ్స్టేషన్ నుండి మధ్యాహ్నం 02:00 నుండి మధ్యాహ్నం 3:00 వరకు,

కప్పబడిన ప్రాంతాలు: జాఫర్గుడా, తుర్కా దయారా, బాలా వికాస్, దయారా విలేజ్ ఎజిఎల్.

2) కీసారా సబ్స్టేషన్ నుండి 11 కెవి వర్ధన ఫీడర్ మధ్యాహ్నం 04:00 నుండి 05:00 వరకు, కవర్లు ఉన్నాయి: పాత కలెక్టర్ కార్యాలయం,

3) 11 కెవి రామాలయం ఫీడర్ రాంపల్లి సబ్స్టేషన్ నుండి మధ్యాహ్నం 01:30 నుండి 02:00 వరకు,

కప్పబడిన ప్రాంతాలు: రాంపల్లి గ్రామం, ఓల్డ్ విలేజ్ రాంపిలీ, సాహితి హరా హరా హరా వెంచూట్, సుబ్హామ్ ఎన్క్లేవ్, జై భవనికోలోనీ, సాయి బాబా నగర్ కాలనీ, లాక్స్మి నగర్, విఎస్టి కాలనీ, అయప్పనగర్, రోజ్ గార్డెన్, నిల్గిర్ ఎన్క్లేవ్, సిరిక్ ఎన్క్లేవ్, సిరిక్లేవ్ లోటస్ కౌంటీ.

ధన్యవాదాలు – అభినందనలు. ఎస్ . మురళీకృష్ణ ఏ ఏ ఈ/ఒ. పీ/కీసర కాపీ ఎస్. ఈ/ఒ. పి/హెచ్ బి జి, డి ఇ/ఒ పి/కె ఎస్ ఆర్, ఏ డీ ఈ/ఒ పి/కె ఎస్ ఆర్ కు సమర్పించబడింది

# నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**సంగారెడ్డి, జనవరి 31,నివాస్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లాను సందర్శించిన ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ ప్రెసిడెంట్ 'నవోదయ సింధు'. జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కలసి ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన తెలంగాణ ప్రెసిడెంట్ నవోదయ సింధు, జిల్లాలో అక్కడక్కడా జరిగిన అవాంఛనీయ సంఘటనలుగురుంచి అడిగి తెలుసుకున్నారు. కోహిర్ మండల్, బిలాల్ పుర్ గ్రామానికి చెందిన బేగరి వెంకటేశం సమీపంలోని చెరుకు తోటలో చెరుకు నరికే సమయంలో ప్రమాదవశతు చెరుకు మిషన్ కింద పడి కాలు నడుముకు గాయాలు బలంగా తగిలాయని తెలియచేసారు. సంగారెడ్డి లోని వెల్నెస్ హస్పెటల్ వెళ్లి బేగరి వెంకటేశం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని దర్యం చెప్పి చెరుకు తోట ఓనర్ విష్ణువర్ధన్ రెడ్డి ని అదుపులోనికి తీసుకొన్నారు. గాయపడిన బేగరి వెంకటేశం కు న్యాయం జరిపించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి, కోహిర్ పోలీసులను కోరడం జరిగింది. ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు 'డాక్టర్ డి.బాబు, స్టేట్ కో ఆర్డినేటర్ తలరి కుమార్, స్టేట్ సెక్రటరీ ఆనంద్ కుమార్, బి.రవీందర్, ప్రదీప్, రవీందర్ గౌడ్ ఈ కార్యక్రం లో పాల్గొన్నారు.

# కెసిఆర్ను కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బీఆర్ఎస్ ప్రభుత్వమే రానున్నది కెసిఆర్

**సంగారెడ్డి,జనవరి 31,నివాస్ న్యూస్ .**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సంగారెడ్డి జిల్లా నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు ఎర్రవెల్లి ఫాంహౌస్లో కెసిఆర్ను కలుసుకుని రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి ఏర్పడడం ఖాయమని, పార్టీ బలోపేతం కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పథకం కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. "నేను కొడితే మామూలుగా ఉండదు... గట్టిగా కొడతా!" అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ను కలిసిన వారిలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లత విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నక్క మంజులత నాగరాజు గౌడ్ మున్నూరు విష్ణు అశ్విన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు



**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31**

పార్లమెంట్ బడ్జెట్ సమావే శాలు ప్రారంభమయ్యాయి.. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి భవన్ నుండి పార్లమెంటు కు చేరుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు.. రాష్ట్రపతిచేసే ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ఈ రోజు సభలో ఆర్థిక సర్వేను ప్రవేశపెడు తుంది, కేంద్ర ప్రభుత్వం.. రేపు ఉదయం 11గంటలకు బడ్జెట్ ప్రవేశపెడతారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్.. అలాగే 16 బిల్లులను ఈ సమావేశంలో ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తోంది కేంద్రం.. ఈరోజు నుంచి ఫిబ్రవరి 13 వరకు.. మార్చి 10నుంచి ఏప్రిల్ 4వరకు రెండు విడతల్లో బడ్జెట్ సెషన్స్ జరగనున్నాయి.

# జమ్మికుంట నూతన మార్కెట్ గుమస్తాల కోశా అధికారి మొహమ్మద్ సజ్జాద్ జన్మదిన వేడుకలు ఘనంగా,,,



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హుజరాబాద్ నియోజకవర్గం జనవరి జమ్మికుంట పట్టణం,, జమ్మికుంట పట్టణంలోని ఇటీవల నూతన మార్కెట్ గుమస్తాల ఎలక్షన్లు జరిగాయి అట్టి ఎలక్షన్లో హెూరాహెూరీగా మన వీర్ల రమేష్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు మరియు కోశాధికారిగా మొహమ్మద్ సజ్జాద్ పాషా ఎన్నికయ్యారు మరియు సర్జాద్ పాషా జన్మదిన వేడుకలలో కొత్త యూనియన్ ఏర్పరుడు మరియు కోశాధికారి జన్మదినం వేడుకలు రావడం గర్వకారమని వీర్ల రమేష్ అధ్యక్షులు అన్నారు ఇట్టి జన్మదిన వేడుకలలో గోపి, సీత రామ కాటన్ సురేష్, గర్రెపల్లి సతీష్ గుమస్తా మొహమ్మద్ ఫహిముద్దీన్, సమ్మయ్య, పరశురామ్, నవీన్, మహమ్మద్ షాహిద్, మొహమ్మద్ అజ్జు, తదితరులు పాల్గొన్నారు,,

# నేడు వాసవీమాతకు పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం

## ప.గో.జిల్లా, పెనుగొండలో భారీగా ఏర్పాట్లు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జనవరి 31**

ఆర్యవైశ్యుల పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శుక్రవారం పర్యటించనున్నారు. నేడు నిర్వహించనున్న కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికార కార్యక్రమంగా జరపాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా అక్కడ జరిగే ప్రత్యేక పూజల్లో సీఎం పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం సమీపంలోని వాసవీధాంను సందర్శించి 90 అడుగుల వాసవీ అమ్మవారి పంచలోహ విగ్ర హానికి పూజలు చేస్తారు.

ముఖ్యమంత్రి షెడ్యూలు ఇలా

ఉదయం 10.30 గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్లో బయలుదేరి 11.05కు పెనుగొండలోని ఏఎంసీలోని హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అనంతరం 11.10 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 11.15కి కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకుంటారు. అక్కడ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. 11.45కి రోడ్డు మార్గాన బయలుదేరి 11.50 గంటలకు వాసవీ శాంతిధామ్ కు చేరుకుని



గురుపీఠం శిలాఫలకం ఆవిష్కరిస్తారు. 12.10కి బయలుదేరి 12.15కి పెనుగొండ ఏఎంసీలోని హెలిప్యాడ్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 12.20కి బయలుదేరి 12.55కి ఉండవల్లికి చేరుకుంటారు.

# పార్లమెంటులో ఆకట్టుకున్న ద్రౌపతి ముర్ము ప్రసంగం



న్యూఢిల్లీ/హైదర్ బాద్ జనవరి 31

కేంద్ర సర్కారు మూడురెట్ల వేగంతో పనిచేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఇవాళ ప్రారంభమయ్యాయి. పార్లమెంటులో ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. తమ లక్ష్యం భారతదేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మార్చడమని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో.. ఇండియా ఏఐ మిషన్ ప్రారంభమైందని చెప్పారు. ప్రభుత్వం ఒకే దేశం, ఒకే ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లుపై చర్యలు తీసుకుం దని ద్రౌపది ముర్ము అన్నారు. మహిళల నేతృత్వంలోని దేశంలో అభివృద్ధి జరగాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. ప్రభుత్వం యువత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, వారికి కొత్తగా ఉ పాధి అవ కాశాలను సృష్టించిందని ద్రౌపది ముర్ము అన్నారు. దేశంలో 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖ నుంచి బయటకు తెచ్చామని తెలిపారు. దేశంలోని మహిళలు వేగంగా సాధికారత సాధించేలా చర్యలు తీసుకుంటామని,ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు . ప్రభుత్వం కొత్త పథకాలను వేగంగా అమలు చేస్తోందని ఆమె తెలిపారు. సైబర్ భద్రతలో సామర్థ్యా న్ని మరింత పెంచుకోవడా నికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని,ఆమె అన్నారు. డిజిటల్ ఫ్రాడ్, సైబర్ క్రైమ్, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లని, చెప్పారు. ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ త్వరలోనే అవతరించనుందని ముర్ము అభిప్రాయపడింది.

# ఫిబ్రవరి 7న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31

హైదరాబాద్ 2025, ఫిబ్రవరి 7వ తేదీన తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు సమాచారం. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సర్వే ఇప్పటికే పూర్తిగా అధికారులు ఫైనల్ రిపోర్టును రెడీ చేశారు. ఈ తుది నివేదికను 2025, ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించనున్నారు. కుల గణన సర్వే రిపోర్టుపై మంత్రివర్గ ఉప సంఘం చర్చించి తుది నివేదికను ఆమోదం కోసం కేబినెట్?కు పంపనుంది. 2025, ఫిబ్రవరి 5వ తేదీన కేబినెట్ ప్రత్యేకంగా భేటీ అయ్యి.. కుల గణన సర్వే రిపోర్టుపై చర్చించి ఆమోద ముద్ర వేయనుంది. అనంతరం 2025, ఫిబ్రవరి 7వ తేదీన ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి కుల గణన నివేదికపై సభలో చర్చించి అనంతరం అసెంబ్లీ ఆమోదం తెలపనుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న రాజ్ భవన్?లో జరిగిన ఎట్ హోం కార్యక్రమంలో గవర్నర్?తో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యి.. ప్రత్యేక అసెంబ్లీ సెషన్ నిర్వహణపై ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రత్యేక సెషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమైంది. అలాగే..




ఫిబ్రవరి 5న జరగనున్న కేబినెట్ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపైన కేబినెట్ చర్చించనున్నట్లు తెలిసింది. ఈ భేటీలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోద ముద్ర వేసి.. అనంతరం లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# "విశాఖ ఉక్కు కర్మాగారంలో కార్మికులు జీతాలు లేకుండా బానిసలుగా పని చేయాల్సిందేనని కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్డీ కుమారస్వామి ఆజ్ఞా

## స్టీల్ వైయస్సార్టీయూసీ ప్రధాన కార్యదర్శి ధర్మాల వెంకటరమణారెడ్డి(డీవీ రమణ)!





విశాఖపట్నం,నివాస్ న్యూస్,జనవరి 31

కార్మికులు అకుంఠిత దీక్షతో తమ శ్వేధాన్ని(చెమట)సైతం చిందించి..రక్తాన్ని మరిగించి అహోరాత్రులు అలుపెరుగకుండా శ్రమిస్తూ..ఆసియాలో అతిపెద్ద పరిశ్రమగా,ప్రపంచంలో అతి పెద్ద రెండవ పరిశ్రమగా వినుతికెక్కి విరాజిల్లుతున్న విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో అంకితభావంతో విస్పష్టమైన రీతిలో తమ తమ సేవలను అనిర్వచనీయమైన రీతిలో అందిస్తున్న ఉక్కు కార్మికులకు ఇప్పటికే చెల్లించాల్సిన నాలుగు నెలల జీతాలను చెల్లించకుండా,మరో మూడు నెలల జీతాలను కూడా చెల్లించడానికి సమయం పడుతుందని సాక్షాత్తు కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్డీ కుమారస్వామి నిన్న ఉక్కు ఫ్యాక్టరీ సందర్శనకు వచ్చిన సందర్భంగా పేర్కొనడం,దానికి గుర్తింపు యూనియన్ నాయకులతో పాటు స్టీల్ ప్లాంట్ లో పబ్బం గడుపుకుంటున్న కొన్ని యూనియన్లకు చెందిన నాయకులు కూడా భజన చేయడం వల్ల కార్మికుల పట్ల వారికున్న చిత్తశుద్ధి తేటతెల్లం అవుతుందని ఉక్కు కర్మాగారం వైయస్సార్టీయూసీ ప్రధాన కార్యదర్శి ధర్మాల వెంకటరమణారెడ్డి(డీవీ రమణ)తీవ్రంగా ఖండించారు,విశాఖ స్టీల్ ప్లాంట్లో ఉన్న సెంట్రల్ స్టోర్స్ డిపార్ట్మెంట్(సీఎస్డీ)జంక్షన్ వద్ద వైయస్సార్టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి డీవీ రమణ హాజరై యూనియన్ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో విభాజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించి ప్రజలకు విశేషమైన సేవలను అందించిన జన హృదయ,విజేత మాట తప్పని మడమతిప్పని మహోన్నత వ్యక్తి,పేదప్రజల గుండెచప్పుడు,ఆడపడుచుల ఆత్మీయ సోదరులు,అపార కార్యదీక్షాపరులు,దయార్థ్ర హృదయులు,దైవాంశ సంభూతులు,వైయస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయటం వల్లే ప్రైవేటీకరణ ఆగిందని ఉక్కు శాఖామాత్యులు హెచ్డీ కుమారస్వామి బహిరంగంగానే ప్రకటించారని..అటువంటి పార్టీని గానీ అనుబంధ సంఘాన్ని గాని గుర్తింపు యూనియన్ నాయకులు ఏ విధంగా గౌరవిస్తున్నారో మేము చూస్తున్నామని,మీకైనా మాకైనా వేరెవరికైనా అధికారం శాశ్వతం కాదని..కానీ మన స్టీల్ ప్లాంట్లో ఒక పద్ధతి ఉందనేది గుర్తుంచుకోవాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మన సంస్థకు ఆర్థిక సహాయం అందించారు సంతోషమే..మరి ఉక్కు కర్మాగారం పురోగతికి అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులకు జీతాలు ఇప్పించుకునే పరిస్థితి లేదని తేటతెల్లం అయ్యిందని..మరి గుర్తింపు యూనియన్ గా తదుపరి కార్యాచరణను ఖరారు చేయండి,అందరం కలిసి కార్మిక సమస్యలపై ఉమ్మడిగా పోరాడుదామని,ముఖ్యంగా గుర్తింపు యూనియన్ నాయకులకు నిర్వాసితులంటే అంత చిన్న చూపు తగదని..ఆర్ నెంబర్ ద్వారా ఉపాధిని ఉద్యోగాలను యాజమాన్యం తొలగిస్తుంటే గుర్తింపు సంఘంగా మీ ప్రధాన కార్యదర్శి డీ ఆదినారాయణ అయితే ఇలా చేయరని..అంతేకాకుండా గుర్తింపు యూనియన్ నాయకులు కొంతమంది చేస్తున్న విన్యాసాలను స్టీల్ ప్లాంట్లో కార్మికులు చూడలేకపోతున్నరని,గుర్తింపు యూనియన్ నాయకులుగా యాజమాన్యం కార్మికులకు బకాయిపడ్డ జీతాలపై పోరాటాలు చేయండి,హెచ్ఆర్ఏపై పోరాటాలు ఉద్యమాలు చేయండి,మిగులు నిర్వాసితులకు శాశ్వత ఉపాధిపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని,అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రజాప్రతినిధులు గానీ,ఉన్నతాధికారులు గానీ ఉక్కు కర్మాగారాన్ని సందర్శించడానికి వచ్చేటప్పుడు అన్ని యూనియన్లకు గతంలో ప్రాధాన్యతను ఇచ్చేవారని,కానీ ఇప్పుడు ఆ ప్రాధాన్యతకు తిలోదకాలిచ్చారని మండిపడ్డారు,మొన్న కేంద్ర ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రకటించిన 11,440 కోట్ల రూపాయలు బ్యాంకు లోన్లుకు సంభందించినదని..అలా ప్రకటించిన ప్యాకేజీలో కార్మికుల జీతాలకు సంబంధించి గానీ ఎంప్లాయిస్ రిలేటెడ్ గా ఏ అవసరానికి ఉపయోగపడవని, అత్యధిక మాస్ పవర్ కారణంగా వేర్వేరు మార్గాల ద్వారా కొంత కుదింపు జరిగిందని,అంతేకాకుండా మరలా ఏ విధమైన ప్యాకేజీలను ప్రకటించే అవకాశం లేదని,కార్మికులకు జీతాలను ఇవ్వకపోయినా మరింతగా కష్టపడవలసిన అవసరం కార్మికుల మీదే ఆధారపడి ఉ ందని..జూలై లేదా ఆగస్టు నెలలో మూడవ బ్లాస్ట్ ఫర్నేస్ ను అందుబాటులోకి తీసుకువచ్చి..దాని ద్వారా ఇరవై రెండు వేల టన్నుల దిగుబడిని సాధించవలసిన భాధ్యతలు కార్మికుల భుజస్కంధాలపై ఉందని, అంతేకాకుండా భవిష్యత్తులో కార్మికులకు ఎటువంటి పదోన్నతులు ఉండవన్న విషయాన్ని కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్డీ కుమారస్వామి వివిధ కార్మిక సంఘాల నాయకులకు తెలియజేస్తే..వారు తమ తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేయడం కొసమెరుపుగా మిగిలిందని ఉక్కు మంత్రితో కార్మిక సంఘాల నేతలు జరిపిన చర్చల వల్ల కార్మికులకు జరిగిన మంచి ఏమిటో నాకు అర్థం కావడం లేదని,ఇక్కడ ఒక విషయాన్ని కార్మికులందరూ గమనించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్సీపీ అధికారం కోల్పోయిందని..దాని అనుబంధ సంస్థ అయిన వైయస్సార్టీయూసీ నాయకత్వాన్ని ప్రస్థుత గుర్తింపు యూనియన్ తక్కువ చేసినంత మాత్రాన మా యూనియన్ కు ఒరిగిపోయిందేమీ లేదని,కార్మికుల అభ్యున్నతికి,ఉన్నతికి అంకితభావంతో విస్పష్టమైన సేవలను అనిర్వచనీయమైన రీతిలో అందించిన ఘనత ఒక్క వైయస్సార్టీయూసీకి మాత్రమే ఉందన్న విషయాన్ని గ్రహించాలని,అంతేకాకుండా గతంలో మా పార్టీకి చెందిన గాజువాక శాసనసభ్యులు"లోకల్ హీరో"తిప్పల నాగిరెడ్డి,విశాఖ పార్లమెంటు సభ్యులు ఎంవీవీ సత్యనారాయణలను మనం పిలిచిన వెంటనే మన వద్దకు వచ్చి ఎన్నో సహాయ సహకారాలను అందజేయడం జరిగిందని,న్యూఢిల్లీలో ఉన్న మా ఎంపీ క్వార్టర్(ఇంటి)లో అరగదీసిన సంగతి కూడా మాకు కార్మికులకు తెలిసిన విషయమేనని,అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో విశిష్టతను సంతరించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని..కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉక్కు గనులను కేటాయించాలని యూనియన్ నేతలు హర్షధ్వానాల మధ్య సగౌరవంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కర్రి దాలినాయుడు,ఉపాధ్యక్షులు ఎన్నేటి వెంకటరమణ,స్టీల్ హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి గుజ్జు గణపతి రెడ్డి,శశి భూషణ్,గెద్దాడ అప్పలరాజు,నర్సింగరావు,మహాలక్ష్మి నాయుడు,నీలాపు కనకరెడ్డి,ధర్మాల విశ్వతేజా రెడ్డి,ధర్మాల వెంకటరెడ్డి,చిత్రాడ వెంకటరమణ,యూనియన్ ప్రతినిధులు,కార్యవర్గ సభ్యులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

హైద్రాభాద్ నివాస్ న్యూస్ జనవరి31

ఈ సందర్భంగా కేసీఆర్ కామెంట్స్ అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది ఇన్ని రోజులు నేను మౌనంగా ఉన్న గంభీరంగా చూస్తున్న నేను కొడితే మామూలుగా ఉండదు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల సంతోషంగా లేరు మళ్లీ కరెంటు కోతలు, మంచినీటి సమస్యలు మొదలైనయ్. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ వాళ్లు దొరికితే ప్రజలు కొట్టేటట్టు ఉన్నారు. నిన్న కాంగ్రెస్ వాళ్ళు పోలింగ్ పెడితే మనకి ఎక్కువ ఓటింగ్ వచ్చింది. నేను ముందే చెప్పాను ప్రజలు వినలేదు అత్యాశకు పోయి కాంగ్రెస్కు ఓటేశారు. రైతుబంధుకి రామ్ రామ్. దళిత బంధుకి జై భీమ్ అని ఆనాడే చెప్పాను. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్కు ఓటేశారు. రాబోయే రోజుల్లో విజయం మనదే, మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలి. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కండి భూముల ధరలు అమాంతం పడిపోయాయి ఫిబ్రవరి నెలలో భారీ సభ పెడదాం మీరంతా తరలిరండి. కాంగ్రెస్ ముస్లింలను ఓట్ల కోసం వాడుకుంటుంది. తెలంగాణలో ఉన్న ప్రతి బిడ్డ మనోడే ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఉన్నాయి ఎండ బెడుతున్నారు. సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలవలేదు. కాంగ్రెస్ పాలనపై అంతట అసంతృప్తి, అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచింది ప్రస్తుతం పథకాలన్నీ గంగలో కలిశాయి, కరోనా టైంలో కూడా రైతుబంధు ఆపలేదు.



# అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థాయిలో రాణిస్తున్నది ఒక్క మహిళామణులు మాత్రమే అధ్యక్షురాలు పేడాడ రమణీ కుమారి!

## మహిళా ఉత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన రమణీ కుమారి

విశాఖపట్నం,నివాస్ న్యూస్,జనవరి 31

మహిళామణులు అన్ని రంగాల్లోనూ అలవోకగా రాణించడమే కాకుండా అకుంఠిత దీక్షతో అత్యుత్తమమైన శిఖరాలను అధిరోహించడం జరుగుతుందని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్(వైయస్సార్సీపీ)జిల్లా మహిళా అధ్యక్షురాలు,డాక్టర్.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు పేడాడ రమణీ కుమారి అన్నారు, మహా విశాఖ నగరం నడిబొడ్డున ద్వారకా నగర్లో ఉన్న పౌర గ్రంథాలయం(పబ్లిక్ లైబ్రరీ)లో"క్వీన్ ఈవెంట్స్"వారి ఆధ్వర్యంలో మార్చి నెల ఏడో తేదీన జరుగనున్న"అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మహిళా ఉ త్సవాలకు సంభందించిన గోడ పత్రికను ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా ఆవిష్కరించడం జరిగింది, ఈ మహత్తరమైన వేడుకకు ముఖ్య అతిథిగా పేడాడ రమణీ కుమారి హాజరై మహిళామణులను ఉద్దేశించి మాట్లాడుతూ మన మహా విశాఖ నగరం కళలకు పుట్టినిల్లుగా భాసిల్లుతోందని.మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని,అంతేకాకుండా కళాశాల విద్యార్థులు,మహిళలను చూసి ప్రపంచమే గర్వపడేలా మన సనాతన భారతీయ సాంప్రదాయాలను నిత్యం ప్రతిబింబించే విధంగా వాటిని మనం త్రికరణశుద్ధిగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఎంతైనా




ఉందని మహిళల హర్షధ్వానాల నేటి యువతులకు పిలుపునిచ్చారు,ఈ మహత్తరమైన వేడుకలో''క్వీన్ ఈవెంట్స్''ఆర్గనైజర్ ఉషారాణి,జ్యోత్స్న, రఘాన్సీరాణి, మాధురి,మను,కుష్బూ,"క్వీన్ ఈవెంట్స్"ప్రతినిధులు,సభ్యులు, భారీ ఎత్తున మహిళలు,గృహిణులు,యువతులు,తదితరులు పాల్గొన్నారు,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని హాజరైన వైయస్సార్సీపీ మహిళా విభాగం మహా విశాఖ జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణీ కుమారిని దుశ్శాలువ జ్ఞాపిక పూలమాలలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి, డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలి, మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా పెట్టాలి, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

## హోంగార్డ్స్ మరియు ఆర్గనైజేషన్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా





ములుగు నివాస్ న్యూస్ జనవరి 31

ములుగు జిల్లాలోని ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని, యువత డ్రగ్స్ కి బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును మార్చాలని, గ్రామీణ యువత నిషేధిత మావోయిస్టు భావజాలానికి లోను కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని, మావోయిస్టు కార్యకర్తలపై అనునిత్యం నిగా ఉంచాలని, ములుగును మావోయిస్టు రహిత జిల్లాగా మార్చాలని ఆర్గనైజేషన్ మరియు హోంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లక్రా అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ములుగు జిల్లా పోలీస్ తనిఖీకై ఈ రోజు ఉదయం ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీ కి ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్. ఐపీఎస్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనిఖీలో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ములుగు జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషనల్ డీజీపీ కి ముందుగా ములుగు జిల్లా విభాగం పనితీరును, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ నేర నియంత్రణలో ములుగు జిల్లా పోలీస్ చేస్తున్న కృషిని, శాంతి భద్రతల్లో తీసుకుంటున్న రక్షణ చర్య లను, లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. అలాగే మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితంగా వ్యహహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, కోర్టుల్లో ట్రయల్స్ లో ఉన్న కేసులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు , సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాలలో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ స్టేఫ్టీ, ర్యాగింగ్ కు లోను కాకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీలుఏక్లబ్స్‌ను ప్రతి పీఎస్ పరిధిలో ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటీపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనిఖీలు కోనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం జాకారంలోని డిటిసి సెంటర్ ను, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని డాగ్ స్కాడ్, ప్రస్తుత డిపిఓ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో ములుగు జిల్లా ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్ ఐపీఎస్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డి.ఎస్.పి రవీందర్ తో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐ లు ఎస్ ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పి ఆర్ ఓ ములుగు జిల్లా పోలీస్

# కులాల చిచ్చుతో రాజకీయం ఎవరికీ లాభం?

## ఓ రాజకీయ ముసుగులో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలు ఎవరు చేస్తున్నారు! సి.కె.చుంచు కుమార్ రాజకీయవిశ్లేషకులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31**

భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే గొప్పదని చెప్పుకుంటున్నాం. కానీ, ఈ ప్రజాస్వామ్యంలో ఓటును కులాల పేరుతో విభజిస్తూ, సామాజిక విభేదాలను రెచ్చగొట్టేలా కొన్ని రాజకీయ శక్తులు కుట్రలు పన్నుతున్నాయి. ప్రశ్న ఏమిటంటే, ఈ కులాల రాజకీయ ఎజెండా ఎవరికీ లాభం తెస్తోంది? కులాల పేరుతో చిచ్చు – లాభం ఎవరికీ? కులాల మధ్య చిచ్చు పెడితే లాభపడేది ఎవరు?

రాజకీయ పార్టీలు..?

కుల సంఘ నాయకులు..?

సామాన్య ప్రజలు..?

నిజానికి, సామాన్య ప్రజలకు కుల రాజకీయాలు నాశనమే తప్ప లాభం కాదు. కులాల మధ్య విభజనను ప్రోత్సహించడం ద్వారా కొందరు రాజకీయ నాయకులు తమ అధికారం స్థిరం చేసుకుంటున్నారు. నేడు సమాజంలో అన్నదమ్ముల్లా కలిసి జీవించిన కులాలను విభజించి పరస్పర శత్రుత్వం పెంచే కుట్రలు జరుగుతున్నాయి. రాజకీయ వ్యవస్థ ప్రజలకు సేవ చేసే వేదిక కావాలి. కానీ, రాజకీయ నాయకులు దాన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. కులాల పేరుతో ఓటును చీల్చి, వారి అధికారం నిలబెట్టుకునే దారులు వేస్తున్నారు.

కులాల గొప్పదనమా, ఐక్యత గొప్పదా?



నిజమైన ఐక్యత దళిత, బహుజన, బీసీ వర్గాలకు అధికారాన్ని అందించగలదు. కానీ, వీరిని విభజించి పరస్పరం పోటీ పడేలా చేసేందుకు కొన్ని రాజకీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఒకరి కులం, మరొకరి బలం అంటూ ప్రత్యేకతను చూపించడం ఎందుకు? దళిత, బహుజన, బీసీ వర్గాలు ఐక్యంగా ముందుకు రాలేవా? కులాల మధ్య చిచ్చును గుర్తించి, దాన్ని నిరోధించాల్సిన సమయం రాలేదా? తెలంగాణ ఉద్యమం కులాలకు అతీతంగా పోరాటం తెలంగాణ ఉద్యమాన్ని ఓ మహత్తర దిశగా నడిపించిన ప్రొఫెసర్ జయశంకర్ గారి పోరాటం కులపరమైనదా? తెలంగాణ కోసం పోరాడిన మహానాయకులు ఏ ఒక్కరి కులానికే పరిమితం అయ్యారా? నిజమైన సమాజ సేవకు కులపరమైన అడ్డంకులు అవసరమా? కులాల మధ్య చిచ్చు పెట్టే నాయకులను తిప్పికొట్టాలి! ప్రజాస్వామ్యంలో నాయకుల బాధ్యత ప్రజలను కలిపి ముందుకు నడిపించడం. కానీ, రాజకీయాల్లో మత, కుల విభేదాలను పెంచి ఓట్లు సాధించడం ప్రమాదకరం కులాల పేరుతో రాజకీయం చేసే వారికి గుణపాఠం చెప్పాలి! కులాలకు అతీతంగా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి! ఐక్యతను సాధించి, దళిత, బహుజన, బీసీ వర్గాలకు అధికారాన్ని అందించాలి! కులాల రాజకీయం కాదు, పాలన రాజకీయం కావాలి! కులాల పేరుతో ప్రజలను విభజించే వారి ఆట కట్టాలి! కులాల గజ్జి తొలగించి, ఐక్యంగా ముందుకు సాగాలి!

నాయకులు, మేధావులు, విద్యార్థులు – సమాజం చైతన్యంతో ముందుకు రావాలి.

ఈ కులాల రాజకీయం ఎవరికీ మంచిది కాదని తెలుసుకుని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుదాం!

# వచ్చేనెల ఫిబ్రవరి 5న తెలంగాణ కెబినెట్ సమావేశం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31**



స్థానిక సంస్థల ఎన్నికల కోసం రేవంత్ సర్కార్ కసరత్తు వేగవంతం చేసి నట్లు సమాచారం. ఇందు కోసం బీసీ రిజర్వేషన్ల పెం పుపై దృష్టి సారించిందని సమాచారం. దీనిలో భాగంగానే కులగణన సర్వే నివేదికను ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గురువారం సాయంత్రం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఫిబ్రవరి 5వ తేదీన కేబినెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించి నివేదికను ఆమోదించను న్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఫిబ్రవరి 7న ఒక్క రోజు శాసనసభ సమావేశం నిర్వహించి కులగణన సర్వే నివేదికను ఆమోదింపజేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈమధ్యే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతోనూ చర్చించి..సమా వేశానికి అనుమతి తీసుకున్నట్లు సచివాలయ వర్గాలు పేర్కొన్నాయి. అసెంబ్లీ ఆమోదం తర్వాత తదుపరి కసరత్తు పూర్తి చేసి మార్చిలో స్థానిక సంస్థ ల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మార్చి మొదటివారం వరకు అమల్లో ఉంటుంది. దీన్ని కొనసాగిస్తూ మార్చి రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

# నేను కొడితే మామూలుగా ఉండదు కెసిఆర్ నోట మహేష్ బాబు డైలాగ్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31**



జహీరాబాద్ బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను గంభీరంగా, మౌనంగా ప్రభుత్వ పాలనను గమనిస్తున్నట్టు తెలిపారు. నేను కొడితే మామూలుగా ఉండదు గట్టిగా కొట్టడం నాకున్న అలవాటంటూ కేసీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారని చెప్పినా ప్రజలు మాట వినలేదని.. తులం బంగారం అనగానే నమ్మి ఓట్లేశారని అన్నారు కేసీఆర్. రాష్ట్రంలో ప్రాజెక్టులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని, విమర్శించారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం రాబోయే రోజుల్లో విజయం మనదే ప్రత్యక్ష పోరాటలకు సిద్ధం కండి, అని పిలుపునిచ్చారు తెలంగాణలో భూముల ధరలు అమాం తం పడిపోతున్నాయి ఎందుకు అని ప్రశ్నించారు. సంగమేశ్వరం, బసవేశ్వరం, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ రాజకీయాల కోసం పుట్టింది కాదు ఇక లాభం లేదు ప్రత్యక్ష పోరాటలు చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ దళిత బందుకు జై భీమ్ చెప్పేశారు తులం బంగారం పథకం గోవిందా! కాంగ్రెస్ పాలనపై అలుపులేని పోరాటం చేద్దామన్నారు.

# 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31**

ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇది ఆమె వరుసగా ప్రవేశపెట్టనున్న 8వ బడ్జెట్ కావడం విశేషం. స్వతంత్ర భారత్‌లో మొదటి బడ్జెట్‌ను నవంబర్26, 1947న తొలి ఆర్థిక మంత్రి %=ఖ% షణ్ముఖం చెట్టి ప్రవేశపెట్టారు. మొరార్జీ దేశాయ్ 10 బడ్జెట్లు, చిదంబరం 9 బడ్జెట్లు, ప్రణం ముఖర్జీ 8 బడ్జెట్లను సమర్పించారు. మోడీ హయాంలో వరుసగా ఎనిమిది బడ్జెట్లను ప్రవేశ పెట్టిన రికార్డులను నిర్మలా సొంతం చేసుకోనున్నారు.

# రేపటి నుంచి రిజిస్ట్రేషన్ విలువలు పెంపు





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జనవరి 31**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి శనివారం నుంచి కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి రాబోతున్నాయి. ఆయా ప్రాంతాల అభివృద్ధి ప్రతిపాదికన 10% నుంచి 20% వరకు ఇవి పెరిగాయి. కొన్ని చోట్ల పెంపు కాస్త ఎక్కువగానే ఉంది. కొత్త మార్కెట్ విలువల అమలుకు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖను ఆదేశించింది. భూములతో పాటు నిర్మాణాల విలువల పెంపు కూడా ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది.

# కుంభమేళాలో నలుగురు మిస్సింగ్





**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జనవరి 31**

ఇటీవల కుంభమేళాకు వెళ్లిన పలువురు తప్పిపోయిన నలుగురు మహిళలు 55 సంవత్సరాల పై వారే ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆందోళనలో కుటుంబ సభ్యులు తప్పిపోయిన వారిలో విద్యానగర్ కు చెందిన నరసవ్వ (55), కొత్త వాడకు చెందిన రాజవ్వ (55) మరో ఇద్దరు కుటుంబ సభ్యులు నిర్మల్ జిల్లా కడెంకు చెందినవారు కడెంకు చెందిన బుచ్చవ్వ (65), సత్తవ్వ (55) మరికొద్ది మంది సైతం తప్పిపోయినట్టు సమాచారం ఈ నెల 29న కుంభమేళాకు చేరుకున్న మహిళలు. ఒకేసారి వెళ్లిన 11 మంది మహిళలు

# ఉత్కంఠగా గుంటూరు కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నిక



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జనవరి 31**

స్టాండింగ్ కమిటీ ఎన్నికతో కూటమి, వైసీపీ పార్టీలు క్యాంప్ రాజకీయాలు ఇప్పటికే పలువురు కార్పొరేటర్లను క్యాంప్ లకు తరలించిన పార్టీలు ఫిబ్రవరి 3న గుంటూరు కౌన్సిల్ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఎన్నిక సమయానికి నేరుగా కార్పొరేటర్లను కౌన్సిల్ కు తీసుకొచ్చేలా ఏర్పాట్లు వైసీపీ నుంచి 46 మంది గెలవగా పలువురు కార్పొరేటర్లు పార్టీని వీడటంతో.. ప్రస్తుతం 29కి చేరిన వైసీపీ కార్పొరేటర్ల బలం ప్రస్తుతం 27 మంది కార్పొరేటర్ల మద్దతుతో బలపడిన కూటమి వర్గం

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.

**మంగపేట మండలం నివాస్ న్యూస్ జనవరి 31**



శుక్రవారంరోజు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు పైడకుల అశోకన్నా సూచనల మేరకు కమలాపురం గ్రామానికి చెందిన వట్టే కృష్ణ రెడ్డి / రమాదేవి ల కుమార్తె రీఛా రెడ్డి వివహం హన్మకొండ లోని ఎన్.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా కేంద్రం లోని లీలా గార్డెన్ లో చీడెం మోహన్ రావ్ కుమారుడి వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో. జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, హ్యూమన్ రైట్స్ / చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి,జిల్లా ప్రచార కార్యదర్శి / సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ,జిల్లా సెక్రటరీ లు మాసిరెడ్డి వెంకట్ రెడ్డి, తుడి భగవాన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,గంగినేని శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.


# ఖమ్మం జిల్లాలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి



**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జనవరి 31**

బోనకల్లు వద్ద ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందారు మరో 20 మందికి గాయాల య్యాయి. ఈ ఘటన ఖమ్మం జిల్లా బోనకల్లు సమీపంలో ఈరోజు ఉదయం చోటుచేసుకుంది, స్థానికుల వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా బోనకల్ నుంచి ఏపీ లోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి గ్రామానికి మిర్చి కోసేందుకు కూలీలు ట్రాక్టర్లో వెళ్తున్నారు. ఒక్కసారిగా అదుపుతప్పి గోవిలో పడి పోయింది,ఈ ప్రమాదంలో యార్లగడ్డ వరమ్మ (60) అనే మహిళ మృతి చెందింది. మరో 20 మందికి గాయాలయ్యాయి అందులో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తుంది, క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం మరోసారి వెరిఫికేషన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31**

మరోసారి వెరిఫికేషన్ చేసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు హౌసింగ్ కార్పొరేషన్ ఆదేశం దరఖాస్తులను 3 కేటగిరీలుగా (L1, L2, L3) విభజించి.. L1లో సొంత స్థలం ఉండి ఇల్లు లేని వాళ్లు, L2లో స్థలం, ఇల్లు రెండూ లేనివాళ్లు, L3లో అద్దె/రేకులు/పెంకుటిళ్లలో ఉన్నవారిని చేర్చేలా ఆదేశం

# గుడ్‌న్యూస్ దివ్యాంగ విద్యార్థులకు 5% రిజర్వేషన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జనవరి 31**

ఉన్నత విద్యలో సీట్ల భర్తీలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 40% కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి 5 ఏళ్ల ఏజ్ రిలాక్సేషన్, 5% రిజర్వేషన్లు వర్తిస్తాయని పేర్కొంది. అంధత్వం, చెవుడు, మానసిక వైకల్యం, బధిరులు, మరుగుజ్జులు, యాసిడ్ బాధితులు, ఆటిజం, కండరాలు సరిగా పని చేయని వారిని 5 కేటగిరీలుగా డివైడ్ చేసి ఒక్కో కేటగిరీకి 1% రిజర్వేషన్ అమలు చేయనుంది.